జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
సోమవారం | 8 | డిసెంబర్ | 2025 ◆ పేజీలు : 4

## నేడు మాటూరుపేటకు రానున్న జనసేన పార్టీ ఎమ్మెల్సీ కొణిదల నాగేంద్ర బాబు సతీమణి పద్మజ



**మధిర, ప్రజాజ్యోతి :** మధిర మండలం మాటూరు పేట గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో జనసేన పార్టీ బిఆర్ఎస్ బిజెపి బలపరిచిన అభ్యర్థి తోట దీపకల విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారంలో పాల్గొంన్నా జనసేన పార్టీ కొణదల నాగేంద్రబాబు సతీమణి పద్మజా ప్రచారలో పాల్గొంటున్నారు. నియోజవర్గ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయలని జనసేన పార్టీ మధిర నియోజకవర్గ నాయకులు తాళ్లూరి డేవిడ్ ఒక ప్రకటనలో తెలియజేశారు





## రఘునాధపాలెం మండలంలో తుమ్మల యుగేందర్ విస్తృత ప్రచారం

**రఘునాధపాలెం ప్రజాజ్యోతి :** రఘునాథపాలెం మండల పరిధిలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ రోజు రాష్ట్ర యువజన నాయకులు డాక్టర్ శ్రీ తుమ్మల యుగంధర్. విస్తృత పర్యటన చేపట్టారు. తుమ్మల యుగంధర్ కే.వి. బంజారా, రజబ్ అలీ నగర్, ఎన్.వి. బంజార, మూలగూడెం, పంగిడి, ఇర్లపూడి, బాధ్యతండ, పాపటపల్లి, జీ.కే. బంజార, వీ.ఆర్. బంజార, చిమ్మపూడి, కోటపాడు, కోయచెలక వంటి గ్రామాలను సందర్శిస్తూ, గ్రామస్థులతో మాట్లాడినారు. ఈ పర్యటనలో ఆయన అభ్యర్థులు, పార్టీ కార్యకర్తలతో పాటు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ తుమ్మల యుగంధర్ గారు రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ముఖ్యంగా రైతుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రస్తావిస్తూ, రైతు బరోసా, రైతు బీమా, కల్యాణలక్ష్మి , శాదీముబారక్ ఆహార భద్రత కార్డులు /రేషన్ కార్డులపై సన్న బియ్యం పంపిణి వంటి పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని తెలిపారు. అభ్యర్థులు ప్రజల మద్దతు పొందడానికి ఈ పథకాలను ఇంటింటికీ చేర్చి, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలంటూ సూచించారు. ప్రజలు తమ ఓటుతో అభివృద్ధికి మద్దతు ఇవ్వాలని, సత్యనిష్ఠతో పనిచేసే నాయకులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఇంకా మాట్లాడుతూ రఘునాథపాలెం మండలాన్ని సస్యశ్యామలంగా మార్చే లక్ష్యంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి

మిగతా 2 లో... ▸



## పల్లె పోరులో జోరుగా ఎన్నికల ప్రచారం

- పేరవంచ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మట్టా దంపతులు
- కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గా కీసర మధుసూదన రెడ్డి

**కల్లూరు డిసెంబర్ 07 ప్రజాజ్యోతి** కల్లూరు మండల పరిధిలోని పేరవంచ గ్రామపంచాయతీ లో సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా దంపతులు స్థానిక ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. గ్రామపంచాయతీ లో ఎమ్మెల్యే దంపతులు ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ బలపరిచినసర్పంచ్ అభ్యర్థిగా కీసర మధుసూదన్ రెడ్డిని పేరవంచ గ్రామ ప్రజా ఆశీస్సులతో అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. గ్రామ అభివృద్ధిలో ప్రజా సమస్యలు తెలిసిన నాయకుడు, విద్యావంతుడు, వాటి పరిష్కారం కొరకు నిత్యం ప్రజలకు ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, వారధిగా ఉండే సమర్థవంతమైన నాయకుడు కీసర మధుసూధన్ రెడ్డి అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో పేరవంచ గ్రామాన్ని అభివృద్ధిలో భాగంగా సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, రాష్ట్రమంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చదువుకున్న

మిగతా 2 లో... ▸

## అక్రమ రేషన్ బియ్యం స్వాధీనం..



**తల్లాడ, డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి న్యూస్):** (తల్లాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాత మిట్టపల్లి గ్రామంలోని మీర్జా గిలానీ బేగ్ అనే వ్యక్తి ఇంట్లో పేదలకు సబ్సిడీ కింద ఇచ్చే (40) క్వింటాళ్ల రేషన్ బియాన్నిగుర్తించి నిందుతుడిని అదుపులోకి తీసుకున్నట్లు మరో వ్యక్తి మీర్జా ముషారఫ్ పరారీఉన్నట్లు టాస్క్ ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ తెలిపారు. రేషన్ బియ్యం విలువ 1,36,000ఉంటుందని తెలిపారు. తదుపరి చర్యల నిమిత్తం తల్లాడ పోలీస్ స్టేషన్లో అప్పగించినట్లు తెలిపారు.

## సామాజిక మార్పుకు మార్క్సిజమే మార్గమని నమ్మినవాడు కామ్రేడ్ ఇనుపనూరి జోసఫ్

- ♦ సంస్మరణ సభలో తమ్మినేని, నున్నా



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక అనేక రుగ్మతలతో కూడిన ప్రస్తుత దోపిడి సమాజ మార్పుకు మార్క్సిజమే మార్గమని నమ్మినవాడు కామ్రేడ్ ఇనుపనూరి జోసఫ్ అని సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. స్థానిక మంచికంటి భవనంలో బీవీకే జనరల్ మేనేజర్ వై శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఇనుపనూరి జోసఫ్ సంస్మరణ సభలో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు. కామ్రేడ్ జోసెఫ్ మార్క్సిస్టు సైద్ధాంతిక విషయాలను అధ్యయనం చేయడంలో, వాటిని నిత్య జీవిత కార్యాచరణకు అన్వయించడంలో తగిన క్రమశిక్షణను పాటించేవారని కొనియాడారు. వృత్తిరీత్యా ఉపాధ్యాయుడైనప్పటికీ ఆయన ఒక మంచి మార్క్సిస్టు ప్రచారకుడిగా కృషి చేశారని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తి నుండి రిటైర్ అయిన తర్వాత అనేక సామాజిక సాంస్కృతిక సేవా కార్యక్రమాల్లో చాలా చురుకుగా

మిగతా 2 లో... ▸

## రఘునాథపాలెం మండలంలో తుమ్మల యుగేందర్ విస్తృత ప్రచారం





(మొదటి పేజీ తరువాయి...)

తుమ్మల నాగేశ్వరరావు గా కంకణం కట్టుకున్నారని చెప్పారు. ఆయన నాయకత్వంలో రఘునాథపాలెం లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ప్రారంభమై, బీడు భూములను పచ్చని పొలాలుగా మారుస్తోందని వివరించారు. ఈ ప్రాజెక్టు రైతుల జీవితాల్లో ఆర్థిక స్థిరత్వం తీసుకొచ్చే ప్రగతిశీల అడుగు అని ఆయన పేర్కొన్నారు. తుమ్మల కుటుంబం ఖమ్మం ప్రజల అభివృద్ధి కోసం మూడు తరాలుగా అంకితభావంతో సేవలందిస్తోందని, ప్రజల ఆశీర్వాదాలతో ఈ సేవా యజ్ఞం మరింత బలంగా కొనసాగుతుందని అన్నారు.

## పల్లె పోరులో జోరుగా ఎన్నికల ప్రచారం





(మొదటి పేజీ తరువాయి...)

పాఠశాలకు ప్రహరీ నిర్మాణం మంజూర్ అయ్యాయి అన్నారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ గృహ నిర్మాణం దేశంలోని మొట్టమొదటిగా తెలంగాణ లోనే ఐదు లక్షల రూపాయల లబ్ధిదారుల తమ ఖాతాలోనే జమ చేయడం జరిగిందన్నారు. మరియు గృహ జ్యోతి, డ్వాక్రా, మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని రైతు బీమా భూ భారతి వంటి చారిత్రాత్మక నిర్ణయాలు తో ప్రజాపాలన సాగుతుందని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యేగా ప్రజ అభిమానంతో ఎన్నుకున్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు వార్డు సభ్యులను అధిక మెజార్టీతో గెలిపించి గ్రామల అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని ప్రజల కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ కుమార్, సర్పంచ్ అభ్యర్థి కీసర మధుసూదన్ రెడ్డి, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చందర్రావు, శ్రీనివాసరెడ్డి, వార్డు సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సామాజిక మార్పుకు మార్క్సిజమే మార్గమని నమ్మినవాడు కామ్రేడ్ ఇనుపనూరి జోసఫ్

(మొదటి పేజీ తరువాయి...)

పాల్గొన్నారని తెలిపారు. బోడేపూడి విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ కమిటీ సభ్యులుగా ,ఆదివారం మీకోసం కమిటీ నిర్వాహకులుగా, స్టడీ సర్కిల్ సభ్యులుగా అనేక రూపాలలో ఆయన సామాజిక సేవా సాంస్కృతిక కార్యకలాపాలులను నిర్వహించారని అన్నారు. జిల్లా కేంద్రంలో 2007వ సంవత్సరం నుండి జరుగుతున్న మార్క్సిస్టు స్టడీసర్కిల్లో ఒక సభ్యుడిగా పాల్గొంటూ, మార్క్సిజం లెనినిజం సైద్ధాంతిక విషయాలను కొత్త తరానికి అందించడం కోసం తపన పడేవారని అన్నారు. ఈ సందర్భంగా తమ్మినేని వీరభద్రం కామ్రేడ్ జోసెఫ్ కు ఘనంగా నివాళి అర్పించారు.ఆయన కుటుంబానికి సంతాప సానుభూతిని తెలియజేశారు. ఈ సంస్మరణ సభలో సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ కామ్రేడ్ జోసఫ్ ఉపాధ్యాయ ఉద్యమంలో



చాలా చురుకుగా పాల్గొన్నారని తెలిపారు.భద్రాచలం ఏజెన్సీ ప్రాంతం, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అనేక ప్రాంతాలలో దశాబ్దాల పాటు టీచర్ గా, లెక్చరర్ గా పనిచేస్తూ అనేక వందల మంది విద్యార్థులకు విద్యాబోధన చేశారని తెలిపారు. వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాలలో పనిచేసే కార్యకర్తలను కామ్రేడ్ జోసఫ్ నిరంతరం ప్రోత్సహించేవారని,సహకరించేవారిని కొనియాడారు. కెవిపిఎస్, ఆదివారం మీకోసం, బీవీకే లాంటి ప్రజా సంఘాలు,సామాజిక సేవా సంఘాలలో ఆయన అనేక సేవలు అందించారని తెలిపారు. సిపిఎం పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగే రాజకీయ శిక్షణా కార్యకలాపాలలో నిరంతరం ఆయన చురుకుగా పాల్గొంటూ యువతరాన్ని ప్రోత్సహించేవారిని తెలిపారు.మార్క్సిస్టు సాహిత్యాన్ని భద్రపరుస్తూ తన చుట్టూ ఉన్న వారికి అందించడంలో ఆయన నిత్యం కృషి చేసే వారిని అన్నారు. పార్టీ పట్ల, పార్టీ సిద్ధాంతం పట్ల కామ్రేడ్ జోసఫ్ సార్ అచంచలమైన విశ్వాసం కలిగి ఉండేవారని కొనియాడారు. ఈ సందర్భంగా జోసఫ్ కు ఘనంగా నివాళులు అర్పించి, కుటుంబానికి సంతాప సానుభూతిని తెలియజేశారు.ఈ సంస్మరణ సభలో సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు పి సోమయ్య,మాచర్ల భారతి, బుగ్గవీటి సరళ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్,మెరుగు సత్యనారాయణ, బండి పద్మ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్,నందిపాటి మనోహర్,ఎస్ కే మీరా, నాయకులు టిఎల్ నర్సయ్య, ఆర్ ప్రకాష్, కె. హిమ బిందు, బివికె బాధ్యులు ఎస్కే ఆఫ్జల్ , వాసిరెడ్డి వీరభద్రం S.నాగేశ్వరరావు, తుమ్మల వెంకటరావు, ఎన్. గోవింద్ రావు, ఎన్. పురుషోత్తం రావు, కామ్రేడ్ జోసఫ్ సార్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## గెలిపిస్తే అందరికీ అండగా ఉంటా..

♦ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గొడ్ల కిసింది..





**తల్లాడ, డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి న్యూస్):** గెలిపిస్తే గ్రామ ప్రజలందరికీ అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తల్లాడ మండల అన్నారు గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గొడ్ల కిసింది అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కృషితో గ్రామాన్ని అభివృద్ధి పదంలో నిలుపుతానన్నారు. గ్రామ నాయకుల సహకారంతో ముందుకు పోతానన్నారు.

## జాతీయ శతాధిక కవి సమ్మేళనం

♦ ప్రముఖ కవి రచయిత కాసిమాల సాహిత్ కు ఘన సన్మానం





**ముదిగొండ డిసెంబర్ 7(ప్రజా జ్యోతి)** సూర్యాపేట జిల్లాలో జరిగినటువంటి జాతీయ శతాధికా కవి సమ్మేళనంలో ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం నుండి ప్రముఖ కవి రచయిత కాసిమల్ల సాహిత్ పాల్గొని "విద్యార్థి లోకం ఎందుకో చేజారి పోతుంది? అనే కవిత శీర్షికను వినిపించడం జరిగింది. దీనిగాను శ్రీ శ్రీ కళావేదిక చైర్మన్ కత్తి మండల ప్రతాప్ మరియు సూర్యాపేట జిల్లా కళావేదిక సభ్యులు కాసిమల్ల సాహిత్ ని మెమొంటో మరియు తీపి జ్ఞాపకతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ జాతీయ శతాధికా కవి సమ్మేళనంలో ఖమ్మం జిల్లా తరపున పాల్గొన్నందుకు తనకెంతో సంతోషంగా ఉందని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఇందుకుగాను తన ముదిగొండ మండల గ్రామ ప్రజలకు మరియు వనం వారి కిష్టాపురం గ్రామ ప్రజలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కవిగా ఇంకెంతో ముందుకెళ్లాలని ఆకాంక్షిస్తున్నట్టుగా ఆయన పేర్కొన్నారు.

## చల్లగుళ్ల కుటుంబానికి డాక్టర్ మట్టా పరామర్శ



**సత్తుపల్లి డిసెంబర్07(ప్రజా జ్యోతి)** పట్టణంలోని కాకర్లపల్లి రోడ్డు కు చెందిన చల్లగుళ్ళ నారాయణరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినారు. ఆదివారం ఆయన దశదినకర్మ కావటంతో రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని,కుటుంబ సభ్యులకు సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో చల్లగుళ్ల నరసింహారావు, గాదె చెన్నారావు,గ్రాండ్ మౌలాలి,పువాళ్ళ ఉమా,కంచర్ల రమేష్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## వెంకటాపురంలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి తరపున, ప్రచారంలో పాల్గొన్న, ఎర్రుపాలెం మండల కాంగ్రెస్,కమిటీ



**ఎర్రుపాలెం, ప్రజాజ్యోతి :** మండలం పరిధిలో వెంకటాపురం గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన బొగ్గులు గోవర్ధన్ రెడ్డి తరపున ఆదివారం మండల కమిటీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ఓట్లు అభ్యర్థించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మధిర ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు భద్రాచలం ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ అయిలూరు వెంకటేష్ రెడ్డి వెంకటాపురం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి రాజుపాలెం సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి వెంకటాపురం మాజీ సర్పంచ్ బొగ్గు లక్ష్మీ మండల కాంగ్రెస్ నాయకులు క్రిమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ మండల అధ్యక్షులు, కర్నాటి సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ గ్రామ నాయకులు మండల కాంగ్రెస్ నాయకులు మేకల రమేష్, గ్రామ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు బొగ్గుల సత్యనారాయణ రెడ్డి తెలుగుదేశం నాయకులు వేములు వెంకటేశ్వరరావు , కుంపటి రమేష్ కొరకుప్పల వెంకయ్య చెరుకు మేలు బాలస్వామి, తదితర గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఇంగ్లీష్ ఉపాధ్యాయులు మహ్మద్ సలీం కి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేసిన టీఎస్ యుటిఎఫ్ నాయకులు

**మధిర, ప్రజాజ్యోతి :** వృత్తి పట్ల అంకిత భావం, విద్యార్థుల అభివృద్ధే లక్ష్యంగా గత మూడు దశాబ్దాలుగా ఆంగ్ల ఉపాధ్యాయునిగా పనిచేసి సిరిపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల గత నెలలో ఉద్యోగ విరమణ చేసిన సీనియర్ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు, మహ్మద్. సలీం కి టీఎస్ యుటిఎఫ్ నాయకుల ఆయన స్వగృహంలో కలిసి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలుపుతూ పూలమాల, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి, ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ ఎ. వినోద రావు లు మాట్లాడుతూ సుదీర్ఘకాలం ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగి, ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్ది, ఈ సమాజానికి ఉత్తమ పౌరులను అందించి విలువైన సేవలందించారన్నారు. ఆంగ్ల భాష ఉపాధ్యాయులుగా సలీం హిందీ భాష ఉపాధ్యాయునిగా ఆయన సతీమణి షంషాద్ బేగం లు ఇరువురు ఉపాధ్యాయ వృత్తిలో విలువైన సేవలు అందించారని,అందిస్తున్నారని కొనియాడారు. టీఎస్ యుటిఎఫ్ మధిర మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బండారు నాగరాజు,ఈ.వీరయ్య లు మాట్లాడుతూ సంఘ సభ్యునిగా ఉద్యోగంలో చేరిన నాటి నుండి నేటి వరకు సంఘాన్ని అంటిపెట్టుకొని ఉన్నారన్నారు. సామాజిక స్పృహతో సంఘం నిర్వహించే అనేక కార్యక్రమాలకు ఆర్థికంగా, హార్దికంగా చేయూతనిచ్చారన్నారు. సంఘం పట్ల ప్రేమ , అభిమానంతో సంఘం పిలుపులు విజయవంతం చేయటం లో కీలక పాత్ర పోషించారన్నారు. టీఎస్ యుటిఎఫ్ మండల ఉపాధ్యక్షుడు షేక్ ఇబ్రహీం, కోశాధికారి బి చెన్నయ్య లు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఇంగ్లీష్ భాష పై ఆసక్తితో, ఇంగ్లీష్ భాష నందు ప్రావీణ్యం సాధించి ఉపాధ్యాయునిగా పలువురి మన్ననలు అందుకున్నారన్నారు. సలీం స్వగ్రామం ఖాజీపురం నుండి వారి కుటుంబ సభ్యులంతా ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడి గ్రామ అభివృద్ధిలో కూడా తమ వంతు పాత్ర పోషిస్తున్నారని అభినందించారు. వారి భావి జీవితం సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సామాజిక స్పృహతో కొనసాగాలని నాయకులు అభిలాషించారు. ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో జాలిమూడి ప్రధానోపాధ్యాయులు చిలక ఆనంద్ సునీల్ కుమార్, టీఎస్ యుటిఎఫ్ మండల నాయకులు మహ్మద్ రఫీ, కాజా సునిత, జిబిఎం ఎస్ రాణి, డి కవిత, జి విజయలక్ష్మి , చెడే రాణి, మల్ల రాజు, లంక నాగేశ్వర రావు,షేక్ లాల్ అహ్మద్, వి కొండల రావు, బి రమేష్, డి మహేంద్ర కుమార్, పఠాన్ బాజిఖాన్, నిమ్మగడ్డ. గోపీచంద్, పెంటి రాంబాబు,గుర్రం శ్రీను తదితరులు ఉన్నారు.



# ఉంగరం గుర్తు పై ఓటు వేసి నంద్రు అశ్విని నీ అఖండ మెజారిటీతో గెలిపించండి

♦ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్

**ఎర్రుపాలెం, ప్రజాజ్యోతి :** ఎర్రుపాలెం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిని పోటీ చేయుచున్న నంద్రు అశ్వని కేటాయించిన ఉంగరం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించి ఎరుపాలెం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని టౌన్ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ ఎర్రుపాలెం ప్రజలకు పిలుపునిచ్చారు ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కలిసి ఓటర్లు కలిసి ఉంగరం గుర్తుపై ఓటు వేసి అశ్విని విజయంలో భాగస్వామి కావాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో వెంకట నరసయ్య షేక్ బాజీ చిప్ప మధు, డాక్టర్ నర్సి రెడ్డి దేశపోగు రోశయ్య , దేవరకొండ ఏడుకొండలు షేక్ హుస్సేన్ , యూత్ కాంగ్రెస్ లీడర్ సురంశెట్టి రాజేష్, రేఖ నాగ రాజు , ఆకుల నాగేశ్వర రావు , టౌన్ మైనారిటీ కాంగ్రెస్ సెల్ అధ్యక్షుడు షేఖ్ జానీ షేఖ్ మహాబు షేఖ్ అన్వర్ శివాలయం చైర్మన్ జయ్ శ్రీ నంద్రు ప్రభాకర్ దేవరకొండ ప్రభాకర్, దేవరకొండ కోటేశ్వర రావు దేశపోగు కిషోర్ వేల్పుల క్రాంతి , నంద్రు రాజ నంద్రు కిరణ్ నాగబాబు తదితరులు పాల్గొన్నారు నంద్రు అశ్విని ఆదివారం ఎన్టీఆర్ కాలనీ లో డోర్ టు డోర్ ప్రచారంలో పాల్గొని ఉంగరం గుర్తుపై ఓటు వేయాల్సిందిగా ఆమె కోరారు






# వ్యక్తిపై కేసు నమోదు

**కల్లూరు డిసెంబర్ 0 7 ప్రజా జ్యోతి** కల్లూరు మండల కేంద్రంలోని పాత ఎర్రబోయినపల్లి గ్రామంలో పాత కక్షలు మనసులో పెట్టుకొనిఒక వ్యక్తి మరో వ్యక్తిపై బీరు సీసాతో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధి లోని పాత ఎర్రబోయినపల్లి గ్రామానికి చెందిన నల్లగట్ల అనిల్ కు, అదే గ్రామానికి చెందిన కొంగల నాగరాజుల మధ్య పాత కక్షలు ఉన్నాయి. ఈ నేపధ్యంలో ఆదివారం అనిల్ పాత కక్షలను మనస్సు లో పెట్టుకుని నాగరాజు పై బీరు సీసాతో దాడి చేసి అత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీంతో బాధితుడు కొంగల నాగరాజు తండ్రి రామయ్య కల్లూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో నల్లగట్ల అనిల్ పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు కల్లూరు ఎస్సై తెలిపారు

# సమస్యాత్మక ప్రాంతమైన విద్యానగర్ లో పోలీస్ పుట్ పెట్రోలింగ్ నిర్వహించిన ఎర్రుపాలెం ఎస్సై రమేష్ కుమార్




**ఎర్రుపాలెం ప్రజాజ్యోతి** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎర్రుపాలెం మండలం లోని సమస్యాత్మక ప్రాంతాలైన విద్యానగర్ లో పోలీస్ పుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. స్థానిక ప్రజలు, రాజకీయ నాయకులతో అవగాహన సమావేశం నిర్వహించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులను ముందస్తూ బైండోవర్ చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎర్రుపాలెం ఎస్సై రమేష్ తెలిపారు. స్థానిక ఎన్నికలను అందరూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరుగుతుందని, కాబట్టి ప్రతీ ఒక్కరూ వారి ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు, భయ భ్రాంతులకు లోనుకాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు సద్వినియేగం చేసుకునే వాతావరణాన్ని కల్పించడానికి పోలీస్ శాఖ చేస్తున్న పటిష్టమైన చర్యలకు ప్రతిఒక్కరు సహకరించాలని అన్నారు. ప్రదానంగా బెల్ట్ షాపులు మద్యం అమ్మకాలు చేస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. ఘర్షణ వాతావరణం పూర్తిగా నిర్మూలించేలా ప్రతి ఒక్కరు సమన్వయం పాటించాలని విజ్ఞప్తి చేశారు.



# ట్రస్మ అధ్యక్ష, కార్యదర్శులుగా కిరణ్, టి కె ప్రసన్నన్





**తల్లాడ డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి న్యూస్):** ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం(ట్రస్మ) సర్వసభ్య సమావేశం నాగులవంచ శ్రీ ఆదర్శ హై స్కూల్ లో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్మ జిల్లా అధ్యక్షుడు గుర్రం కాంతారావు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రైవేటు పాఠశాలలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయి అన్నారు. ప్రాథమిక పాఠశాలల రెన్యువల్ గుర్తింపు కూడా 10 సంవత్సరాలకు పెంచాలన్నారు. ప్రైవేటు పాఠశాలలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను జిల్లా కలెక్టర్ , విద్యా శాఖ అధికారి , జిల్లా రవాణా శాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన చెప్పారు. ఈ సమావేశానికి చింతకాని, బోనకల్, వైరా , కొణిజర్ల, తల్లాడ ఏన్కూరు మండలాలకు చెందిన ప్రైవేటు పాఠశాల కరస్పాండెంట్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైరా డివిజన్ ట్రస్మ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ట్రస్మా డివిజన్ అధ్యక్షుడిగా నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయానికి చెందిన బోడేపూడి కిరణ్, ప్రధాన కార్యదర్శిగా తల్లాడ యూనివర్సల్ విద్యాలయానికి చెందిన టి కె. ప్రసన్నన్, ట్రెజరర్ గా జె.నరసింహారావు, జాయింట్ సెక్రటరీగా మారిమ్మాక్యులేట్ కరెస్పాండంట్ యమునా దాస్, గౌరవాధ్యక్షుడుగా పల్లిపాడు కు చెందిన ఎన్. మాధవరెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఏన్కూర్ సాయి విద్యానికేతన్ కు చెందిన ఇంద్రారెడ్డి, ఈసీ మెంబర్గా వీరపనేని మల్లికార్జునలను ఎన్నుకున్నారు. ప్రైవేటు పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని నూతన సభ్యులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రస్మ జిల్లా బాధ్యులు సంక్రాంతి రవికుమార్, కొట్టగిరి ప్రవీణ్,పోతినేని భూమేష్, ఠాగూర్ విద్యాలయం కరెస్పాండంట్ రవి, ఉమాశంకర్ ఉమా , మల్లెంపాటి రంజిత్ తో పాటు ఆరు మండలాల ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు హాజరయ్యారు.

# చిలుకూరు బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చాట్ల మార్తమ్మను అఖండ మెజారిటీతో గెలిపించాలి

♦ మధిర మండల బిఆర్ఎస్ నాయకులు



**మధిర ప్రజా జ్యోతి** గ్రామ పంచాయతీ ఎన్నికలలో చిలుకూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చాట్ల మార్తమ్మ విజయాన్నికాంక్షిస్తూ చిలుకూరు గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులను సమావేశపరిచి పలు సూచనలు చేసి బిఆర్ఎస్ పార్టీ మధిర రూరల్ పార్టీ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు మధిర పట్టణ పార్టీ అధ్యక్షులు పల్లపోతు వెంకటేశ్వ రావు ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ రంగ శెట్టి కోటేశ్వరావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్ అభ్యర్థి చాట్ల మార్తమ్మను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో చిలుకూరు గ్రామ ముఖ్య నాయకులు సవరం వెంకటేశ్వర్లు నిడమానూరి రాజేశ్వరి నిడమానూరు వెంకటేశ్వరరావు నిడమానూరు శ్రీనివాసరావు నిడమానూరు మురళీకృష్ణ అభ్యర్థి భర్త చాట్ల మార్కు నాగుల మీరా మరియు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు




## మాటూరు పేట స్థానాన్ని జనసేన పార్టీ కైవసం చేసుకోవడం ఖాయం

♦ జనసేన సీనియర్ నాయకులు తాళ్లూరి డేవిడ్



**మధిర ప్రజా జ్యోతి** మండలం పరిధిలో మాటూరుపేట గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ బలపరిచిన మాటూరు పేట గ్రామ పంచాయతీ , తోట దీపకాల. గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించుటకు గాను స్థానిక నాయకులను కలిసి తగు సూచనలు ఇచ్చి గెలుపు కొరకు దిశా నిర్దేశం చేసిన జనసేన పార్టీ మధిర నియోజకవర్గ నాయకులు తాళ్లూరి డేవిడ్ వారితో పాటుగా శివరామకృష్ణ, పగడాల పవన్, సాయి హర్ష, నాగ సాయి, మన్మధరావు. కృష్ణ. రమేష్. గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## టెన్షన్ తగ్గించుకోవాలంటే ఎలా ?



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** వ్యాయామం, ధ్యానం, యోగా, సంగీతం వినడం, నచ్చిన పనులు చేయడం, స్నేహితులతో మాట్లాడటం వంటివి చేయాలి, అలాగే ఆరోగ్యకరమైన ఆహారం, నిద్ర అలవాట్లు, సమస్యలను సానుకూలంగా చూసే దృక్పథం అలవర్చుకోవాలి. లోతైన శ్వాస, మైండ్ ఫుల్ నెస్ పద్ధతులు, సమయ నిర్వహణ, స్వీయ సంరక్షణపై దృష్టి పెట్టడం ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవచ్చు.

**జీవనశైలి మార్పులు & అలవాట్లు:**

**వ్యాయామం & యోగా:** ప్రతిరోజూ కాసేపు నడవడం, జాగింగ్, యోగా, తాయ్ చి చేయడం వల్ల ఒత్తిడి హార్మోన్లు తగ్గుతాయి, మానసిక ప్రశాంతత లభిస్తుంది.

**సంగీతం & హాబీలు:** మీకు నచ్చిన సంగీతం వినడం, తోటపని, కుట్టుపని, పుస్తకాలు చదవడం వంటివి ఒత్తిడిని మరచిపోయేలా చేస్తాయి.

**సమయ నిర్వహణ:** పనులను సరిగ్గా ప్లాన్ చేసుకొని, విశ్రాంతికి సమయం కేటాయించుకోవడం ముఖ్యం.

**ఆరోగ్యకరమైన ఆహారం & నిద్ర:** సమతుల్య ఆహారం తీసుకోవడం, తగినంత నిద్రపోవడం ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది.

**మానసిక చిట్కాలు:**

పాజిటివ్ దృక్పథం: సమస్యను అన్ని కోణాల్లోంచి ఆలోచించి, సానుకూలంగా పరిష్కరించుకోవడానికి ప్రయత్నించాలి.

**మైండ్ ఫుల్ నెస్ & ధ్యానం:** లోతైన శ్వాస వ్యాయామాలు, ధ్యానం చేయడం వల్ల మనస్సు ప్రశాంతంగా ఉంటుంది.

**భావోద్వేగాలను పంచుకోవడం:** స్నేహితులు, కుటుంబ సభ్యులతో మనసులోని భావాలను పంచుకోవడం ఒత్తిడిని తగ్గిస్తుంది.

**స్వీయ సంరక్షణ (Self-Care):** మీకు సంతోషాన్నిచ్చే పనులపై దృష్టి పెట్టండి, మిమ్మల్ని మీరు పట్టించుకోండి.

**శారీరక ఉపశమనం:**

**మసాజ్:** మసాజ్ చేయించుకోవడం వల్ల కండరాల ఒత్తిడి తగ్గుతుంది.

**విజువలైజేషన్:** ప్రశాంతమైన ప్రదేశాన్ని ఊహించుకోవడం కూడా ఒత్తిడిని తగ్గిస్తుంది. ఈ మార్గాలను ప్రయత్నించడం ద్వారా టెన్షన్, ఆందోళన నుండి ఉపశమనం పొందవచ్చు. అవసరమైతే నిపుణుల సహాయం తీసుకోవడానికి వెనుకాడకండి.

# జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మేయర్ పునుకొల్లు నీరజ,కార్పొరేటర్ కమర్థపు మురళి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మందడపు మనోహర్ లు మాట్లాడుతూ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తుమ్మల నాగేశ్వరరావు పై అవాకులు చెవాకులు హాస్యాస్పదమని,అభివృద్ధికి మారు పేరు తుమ్మల నాగేశ్వరరావు అని, అదే విధంగా ఈనాటి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన్ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మల్లు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెడ్డి మరియు మంత్రి వర్గం మొత్తం తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఆ అభివృద్ధిని చూసి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఓర్వలేక మతిభ్రమించి మాట్లాడుతున్నారని,అభివృద్ధికి మారు పేరు తుమ్మల నాగేశ్వరరావు అటువంటి వారిపై నీవు మాట్లాడే మాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరని మరల పంచాయతీ ఎన్నికలలో ప్రజలు మరొక్కసారి మీకు సరైన గుణపాఠం చెప్తారని,కాంగ్రెస్ పార్టీని మోసం చేసిన మొట్ట మొదటి వ్యక్తివి నీవేనని, ఇక లా అండ్ ఆర్డర్ గురించి,ప్రలోభాల గురించి నీవు మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లున్నదని,ఇందిరమ్మ రాజ్యం గురించి మాట్లాడే నైతిక హక్కు నీకు లేదని, గత రెండు సంవత్సరాలలో జరిగిన అనేక అభివృద్ధి కార్యక్రమాలు మంచుకొండ ఎత్తిపోతల పథకం,ఇంటిగ్రేటెడ్ స్కూల్,మెడికల్ కాలేజీ, కేబుల్ బ్రిడ్జి అనేక అభివృద్ధి పనులు జరిగాయని, తుమ్మల తనయుడు తండ్రి బాటలో నడవటం లో తప్పేలేదని,గతంలో అభివృద్ధి,ప్రస్తుత అభివృద్ధిపై దమ్ముంటే చర్చకు రావాలని పత్రికా ముఖంగా సవాల్ చేస్తున్నామని,నీలాగ కొడుకు పేరుపై కాంట్రాక్టులు,ఎన్ని తప్పుడుచేసారో ప్రజలకు తెలుసని, నీ పి ఏ లాగా పోలీస్ స్టేషన్ లలో పంచాయితీ మేము చేయట్లదని,తుమ్మల నాగేశ్వరరావు నీలాగ వేరే పార్టీలో చేరలేదని,తెలుసుకో అభివృద్ధి అని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గజ్జల లక్ష్మీ వెంకన్న,షేక్ మీరాబి నాగుల్ మీరా,పైడిపల్లి రోహిణి సత్యనారాయణ ,ముళ్ళపూడి సీతారాములు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తూ హామీల వర్షం కురిపిస్తున్న ములుగుమాడుసర్పంచ్ అభ్యర్థి గంటా తిరుపతమ్మ





**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండలం పరిధిలో ములుగుమాడు గ్రామ పంచాయతీ లో ఉన్న పలు సమస్యల మీద సమస్య ల పరిష్కరించడం కోసం ఒక అద్భుతమైన హామీలను ఇవ్వడం జరిగింది.... గంటా తిరుపతమ్మ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా ఉంగరం గుర్తుపై.అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే.. మలుగుమాడు గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో ఉంచుతానని హామీ ఇచ్చారు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గంటా తిరుపతమ్మ శక్తివంతమైన ఎన్నికల మేనిఫెస్టో గ్రామాభివృద్ధి – నా మొదటి ప్రాధాన్యత 1. అర్హులైన ప్రతి ఒక్కరికీ గ్రామ సభ ద్వారా పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అందేలా కఠిన చర్యలు తీసుకుంటాను. 2. గ్రామంలోని పాత రహదారులన్నింటినీ పూర్తిగా మరమ్మతు చేసి, అవసరమైతే కొత్త రహదారులను నిర్మించే దిశగా ముందుకు వెళ్తాను. 3. గ్రామంలోని ప్రతి వీధికి సోలార్ ఎల్ఈడి లైట్లు ఏర్పాటు చేసి చీకటి లేని గ్రామాన్ని నిర్మిస్తాను. 4. శుభ్రమైన పరిసరాల కోసం ఆధునిక డంప్‌యార్డు ఏర్పాటు చేస్తాను. 5. గ్రామ పంచాయతీకి మార్చురీ బాక్సను స్వయంగా విరాళంగా అందిస్తాను. 6. నీటి నిల్వలు ఉండకుండా ప్రతీ వీధికి పక్కా డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా అమలు చేస్తాను. 7. ఇండ్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు వచ్చేలా చేస్తాను. 8. కేంద్ర ప్రభుత్వ నిధులను పూర్తిగా గ్రామాభివృద్ధి కోసం వినియోగిస్తాను — రూపాయి కూడా వృథా కాకుండా చూస్తాను. విద్య & యువత శక్తివంతం 1. ప్రభుత్వ పాఠశాలలలో డిజిటల్ క్లాస్‌రూమ్స్ ఏర్పాటు చేసి మన పిల్లలు ఆధునిక విద్య పొందేలా చేస్తాను. 2. గ్రామ యువతకు స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశాలను పెంచుతాను. 3. యువత కోసం క్రీడా మైదానాల అభివృద్ధి, స్పోర్ట్స్ కిట్ల పంపిణీ, గ్రామస్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తాను. 4. గ్రామంలోని నిరుద్యోగ యువత మరియు చదువుకునే విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆధునిక లైబ్రరీని ఏర్పాటు చేస్తాను. – పోటీ పరీక్షల పుస్తకాలు, స్టడీ రూమ్స్, ఇంటర్నెట్ సదుపాయం కల్పిస్తాను. ఆరోగ్యం & స్వచ్ఛత 1. ప్రతి నెలా గర్భిణీలు, వృద్ధులు, పిల్లల కోసం హెల్త్ క్యాంపులు నిర్వహిస్తాను. 2. మలేరియా, డెంగ్యూ నిర్మూలన కోసం రెగ్యులర్‌గా పురుగుమందు పిచికారీ చేపడతాను. 3. గ్రామ స్వచ్ఛత కార్యక్రమాలను ప్రతి వారం తప్పనిసరిగా నిర్వహిస్తాను. వ్యవసాయం & రైతుల సంక్షేమం 1. అసైన్డ్/పోడు భూములకు పట్టాలు, విద్యుత్ కనెక్షన్, బోర్లు ఏర్పాటు చేయడానికి నిరంతర కృషి చేస్తాను. 2. రైతులకు ఉచిత పంట సలహా కేంద్రం ఏర్పాటు. 3. ఎంజి ఎన్ ఆర్ ఈ జి ఎస్ ద్వారా పంటభూములకు రోడ్ల ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు. 4. బోర్లు, కాలువలు, చెక్‌డ్యామ్‌ల మరమ్మత్తు–నిర్మాణానికి ప్రాధాన్యత. 5. పంట నిల్వ గోదాముల నిర్మాణం. 6. పశువైద్య క్యాంపులు, పశుగ్రాసం సబ్సిడీ కోసం కఠిన కృషి. నీటి వనరుల అభివృద్ధి & చెరువుల పునరుద్ధరణ 1. ఒక రూపాయికే స్వచ్ఛమైన మినరల్ వాటర్ అందిస్తాను 2.వర్షపు నీరు నిల్వ ఉండేలా వర్షపు నీరు హార్వెస్టింగ్ సిస్టమ్స్ ఏర్పాటు. 3..చెరువుల ఆయకట్టు పెరిగేలా కటు పెరిగేలా కృషి చేస్తాను. మహిళల అభివృద్ధి 1. మహిళా సంఘాలకు నిధులు, రుణాలు అందేలా చొరవ. 2. మహిళలకు కుట్టు మిషన్ లు, కంప్యూటర్, బ్యూటీ పార్లర్ వంటి ప్రత్యేక స్కిల్ ట్రైనింగ్స్. 3. మహిళల ఫిర్యాదులకు ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు. వృద్ధులు & దివ్యాంగులకు సేవలు 1. పింఛన్ల పంపిణీకి పూర్తిగా పారదర్శక విధానం, కొత్త దరఖాస్తులు ప్రతి నెల స్వీకరణ. 2. దివ్యాంగులకు వీల్‌చైర్లు, ట్రైసైకిళ్లు ఇప్పించడానికి కృషి. 3. వృద్ధుల ఆరోగ్య పరీక్షా శిబిరాలను నియమితంగా నిర్వహిస్తాను. పారదర్శక పాలన – మీ ప్రతి రూపాయి విలువైనది 1. ప్రతి నెలా గ్రామ సభ నిర్వహణ — మీ అభిప్రాయం ముఖ్యం. 2. ఖర్చుల వివరాలన్ని గ్రామ నోటిస్ బోర్డులపై స్పష్టంగా ప్రదర్శిస్తాను. 3. ప్రజల సమస్యలు ప్రజలే చెబుతారు — నేను పరిష్కరిస్తాను ఉద్యోగ & ఆదాయ మార్గాలు 1. స్వయం ఉపాధి గ్రూపులకు లోన్లు, సబ్సిడీలు అందేలా కృషి. 2. గ్రామంలో చిన్న పరిశ్రమల ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు. పర్యావరణ రక్షణ 1. ప్రతి ఇంటికి రెండు మొక్కలు — గ్రీన్ గ్రామ కార్యక్రమం. 2. ప్లాస్టిక్ వాడకం తగ్గించే దిశగా కఠిన చర్యలు. 3. గ్రామంలో ప్రత్యేక శుభ్రత డ్రైవ్‌లు — పచ్చదనం, పరిశుభ్రత మా లక్ష్యం. చదువుకున్న మహిళగా నాకు అవకాశం ఇవ్వగలరని ములుగుమాడు గ్రామ ప్రజలను వేడుకుంటున్నాను.